ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 06-07- 2026 | సంపుటి: 17, సంచిక: 93, నిజామాబాద్, పేజీలు: 8, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ



## సముద్రంలో కలుస్తున్న నీటిని రైతులకు ఇవ్వాలి: కేటీఆర్

### కన్నెపల్లి పర్యటనలో బీఆర్ఎస్ బృందానికి అడ్డంకులు ఎదురయ్యాయని విమర్శ

హైదరాబాద్, జూలై 05 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రములో అధికార ప్రతిపక్షం మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గు మంటోంది. ఇప్పటికే బీ ఆర్ ఎస్ సవాళ్లు, అధికార పార్టీ సమాధానాలు చెప్పలేక పారిపోయిందని ఆరోపించారు. తాజాగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు బృందం కన్నెపల్లి పర్యటన సందర్భంగా అనేక అడ్డంకులు,సవాళ్లు ఎదురాయ్యాయని స్పష్టం చేశారు. కన్నెపల్లికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను పెంబర్తి, జనగామ, పరకాల, భూపాలపల్లి, మహాదేవ్‌పూర్ తదితర ప్రాంతాల్లో అడుగడుగునా పోలీసులు అడ్డుకోవడం పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తోందని, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదని మండి పడ్డారు. తెలంగాణ భౌగోళికంగా నదులు కింద..భూములు పైన ఉన్నందున పల్ల ప్రాంతం నుంచి ఎగువకు నీటిని లిఫ్ట్ చేస్తే తప్ప సాగునీరు అందదని తెలుసుకొని కేసీఆర్ ప్రభుత్వం బృహత్తర ప్రణాళికతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందని కేటీఆర్ గుర్తుచేశారు.

తరువాయి 2వ పేజీలో...

# మూడు అక్షరాల కోసం పోరాటం

## సెంటిమెంట్ కోసం ఆరాటం,అడ్డంకులతో ఆటంకం

హైదరాబాద్, జూలై 05 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాజకీయాల్లో టీఆర్ఎస్ అనే మూడక్షరాల పేరు చుట్టూ రాజకీయం నడుస్తోంది. ఉద్యమ కాలం నుండి ప్రజల గుండెల్లో బలంగా నాటుకుపోయిన ఈ పేరును తిరిగి సొంతం చేసుకునేందుకు కల్వకుంట్ల కవిత గట్టి పట్టుబడుతుండగా, ఆమె ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసేందుకు స్థానిక పార్టీ సరికొత్త వ్యూహాలతోపావులు కదుపుతోంది. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీతోనే కేసీఆర్ దశాబ్దాల పాటు రాజకీయం నడిపారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పాలన సాగించారు. అయితే, జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే సంకల్పంతో కేసీఆర్ అనూహ్యంగా టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి)గా మార్చారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు దారితీసిందని, ఆ సెంటిమెంట్‌ను దూరం చేసుకోవడం వల్లే గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ భారీ నష్టాన్ని చవిచూసి, ప్రతిపక్ష స్థానానికి పరిమితం కావాల్సి వచ్చిందనే చర్చ రాజకీయ వర్గాల్లో బలంగా సాగింది.

ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నుండి బయటకు వచ్చిన కవిత.. తెలంగాణ సెంటిమెంట్‌ను, ప్రజల్లో టీఆర్ఎస్ పేరుపై ఉన్న మమకారాన్ని తిరిగి అందిపుచ్చుకోవాలని భావించి తన పార్టీ పేరును టీ ఆర్ ఎస్ అని వెల్లడించారు. ఇందుకోసం ఆమె తెలంగాణ రక్షణ సేన పేరని ప్రజలు తెలిపారు. ఆ పాత ముద్రను రీ-బ్రాండ్ చేసేందుకు సిద్ధమయ్యారు. తెలంగాణ జాగృతి వేదికగా ప్రజల్లోకి వెళ్తూ, టీఆర్ఎస్ పేరుతో ఆమె చేస్తున్న పోరాటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.



కవిత తీసుకున్న ఈ నిర్ణయం స్థానిక పార్టీ నాయకత్వానికి మింగుడుపడటం లేనట్లు తెలుస్తుంది కవిత కొత్త పార్టీ పెట్టుకుంటూ పాత టీఆర్ఎస్ అక్షరాలనే వాడటంపై సదరు పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. కాగా ఆ పేరును కవితకు దక్కకుండా చేసేందుకు నేరుగా ఈసీ కి ఫిర్యాదు చేసిందా? లేక ఇతరులతో అభ్యంతరాలు ఇచ్చారా? అన్నది తెలియదు. కానీ ఈసీ మాత్రం వెయ్యికి పైగా ఫిర్యాదులు,అభ్యంత రాలు వచ్చినట్లు కవితకు ఈసీ లేఖతో పేర్కొన్నట్లు తెలుస్తుంది.

తరువాయి 2వ పేజీలో...



### బి ఆర్ ఎస్ వాళ్లు కమీషన్ల కోసం కాళేశ్వరం కడితే మేము పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు కడుతున్నాం

### కన్నెపల్లి పర్యటనలో కేటీఆర్ వ్యాఖ్యలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘాటు కౌంటర్

హైదరాబాద్, ఖమ్మం జూలై 05 (ప్రజా కలం ప్రతినిధి)

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుని, నాణ్యతలేని నిర్మాణాలతో తెలంగాణ ప్రజలపై భారాన్ని మోపిన బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార డ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా విమర్శించారు. కన్నెపల్లి పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నమేనని మంత్రి అన్నారు. "పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావు... కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులు కడితేనే కమీషన్లు వస్తాయనే ఆలోచనతో బీఆర్ఎస్ పాలకులు పేదల గృహాల అవసరాన్ని విస్మరించారు.

తరువాయి 2వ పేజీలో...

## తుక్కుగూడలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే







- పత్రికలో కథనాలు వచ్చిన ఫిర్యాదు చేసిన అధికారులు మౌనం
- తుక్కుగూడ లో ముడుపులు ముడితే అక్రమాలు సక్రమాలవుతాయా...?
- అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలు ఎక్కడ ?
- తుక్కుగూడ సర్కిల్.. లో అంతా అయరం... గాయరాం...
- అక్రమ నిర్మాణ దారులే టౌన్ ప్లానింగ్ విభాగాన్ని
- వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారా...
- చట్టం అక్రమ నిర్మాణ దారులకు.. చుట్టంగా మారుస్తున్న వైనం
- ఇంత జరుగుతున్న కమిషనర్ జోనల్ కమిషనర్ మౌనం

మహేశ్వరం, జూలై 05,(ప్రజా కలం)

ఒక నిశబ్దం ఎన్నో విజయాలకు నాంది... కానీ ఇక్కడ అధికారుల నిశ్శబ్దం అక్రమ నిర్మాణ దారులకు వరం... తుక్కుగూడ సర్కిల్ పరిధిలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు అక్రమ నిర్మాణాలపై మీడియాలో ఎన్నో వార్త కథనాలు... అయినా ఐ డోంట్ కేర్ అంటూ... యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు... కొందరు.. అక్రమ నిర్మాణ దారులే టౌన్ ప్లానింగ్ విభాగాన్ని... వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారా.. అనే ప్రశ్నకు అవును అనే సమాధానం వినిపిస్తుంది... తుక్కుగూడ సర్కిల్ పరిధిలో నిర్మిస్తున్న కొన్ని అక్రమ నిర్మాణాలు... మీడియా, సామాజిక కార్యకర్తలు,కాలనీ వాసుల ద్వారా... టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల దృష్టికి వెళ్తే.. అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇవ్వడం... కామన్..అనంతరం సంబంధిత అక్రమ నిర్మాణ దారులు... టౌన్ ప్లానింగ్ విభాగాన్ని... వ్యవస్థలను మేనేజ్ చేస్తూ... యధావిధిగా... అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు... అధికారులు తదుపరి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం పరిపాటిగా.. మారిపోయింది.

అధికారులు నోటీసులు ఇవ్వడం మౌనం పాటించడం ఇక్కడ... షరా.. మామూలే ... ఒక నిశబ్దం ఎన్నో విజయాలకు నాంది... కానీ ఇక్కడ అధికారుల నిశ్శబ్దం అక్రమ నిర్మాణ దారులకు వరం... తుక్కుగూడ ఇమామ్ కూడా షెడ్లు కు ఎలాంటి అనుమాతరం లేకుండానే నిబంధనలు.. బేఖాతరు చేసి... తమ ఇష్టానుసారంగా షెడ్లు ను నిర్మిస్తున్నారు... ప్రభుత్వ నియమ, నిబంధనలు అక్రమ నిర్మాణాలు



తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా.. అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు... మరి ఈ అక్రమ నిర్మాణాలపై అధికారులకు తెలియదా... ఒక వేళ అధికారులు చర్యలు తీసుకుంటే నోటీసుల వరకు మాత్రమే పరిమితమా...ఇక్కడ అంతా అయరం... గాయరాం ... అన్నట్టుగానే ఉందా...

టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు అధికారులకు అక్రమ నిర్మాణాలు ఆదాయ వనరులుగా.. మారాయా... ఈ ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పగలరా... అధికారులకు విధుల పట్ల నిబద్ధత ఉందా... ఇక్కడ అక్రమ నిర్మాణాలపై చట్టం తన పని తాను చేసుకొనిపోతుందా... చట్టాన్ని అక్రమ నిర్మాణ దారులకు చుట్టంగా మారుస్తున్న వైనం మనకు స్పష్టంగా కనిపిస్తుంది... ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి... గాడి తప్పిన టౌన్ ప్లానింగ్ విభాగాన్ని రిపేర్ చేసిది ఏవరు... ఈ అక్రమ నిర్మాణాలపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం



## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### మిత్తితో చెల్లిస్తామని కాంగ్రెస్ కు తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరిక

### కెసిఆర్ హయాంలో అప్పుల పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలని ధ్వజం

### ఎస్ఐఆర్ పై అప్రమత్తం గా ఉండాలని క్యాడర్ కు సూచన

హైదరాబాద్, జూలై 05 (ప్రజా కలం ప్రతినిధి)

కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలతో తప్పుడు ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రూ. 4 లక్షల కోట్ల అప్పులు చేసి, ఆ నిధులతో రాష్ట్రంలో ఊహించని రీతిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తుచేశారు. రంజాన్, బతుకమ్మ, క్రిస్మస్ వంటి అన్ని పండుగలను ప్రభుత్వమే ఘనంగా నిర్వహించిందని చెప్పారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్ల పాలనలోనే ఏకంగా రూ. 4 లక్షల కోట్ల అప్పులు చేసిందని మండిపడ్డారు. భారీ మొత్తంలో అప్పులు తెచ్చి ఈప్రభుత్వం రాష్ట్రానికి ఏం చేసిందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం - అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత.



- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ - అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు

కల్లూరు మండలంలో 15 కోట్ల వ్యయం తో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి.

2లో

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
ప్రకటనలకు ఆహ్వానం
క్లాసిఫైడ్స్
లీగల్ నోటీసులు
ప్రారంభోత్సవం
స్వదేశాగమనం
షష్టిపూర్తి మహోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
షష్టిపూర్తి మహోత్సవం
వివాహ మహోత్సవం
శ్రద్ధాంజలి
పదవీ విరమణ
ప్రజా కలం TV
అన్ని రకముల ప్రకటనలకు సంప్రదించండి
94403 52123, 9010972526
79939 41570, 80083 72900
95535 39999, 98490 07793

# సముద్రంలో కలుస్తున్న నీటిని రైతులకు ఇవ్వాలి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

గతంలో ఉమ్మడి రాష్ట్ర సీఎంలు తుమ్మిడిహట్టి వద్ద ఎత్తు పెంచకుండా కాలయాపన చేశారని, కానీ కేసీఆర్ నాయకత్వంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కేవలం మూడున్నరేళ్ల స్వల్ప వ్యవధిలోనే ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరాన్ని పూర్తి చేశామన్నారు. దశాబ్దాలుగా నలుగుతున్న పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేని వారు, కాళేశ్వరాన్ని కూలేశ్వరం అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. రూ. 94 వేల కోట్లు ఖర్చయిన ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగు తుందని ఆయన ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే, ఎల్అండ్టీ సంస్థ ముందుకు వచ్చినప్పటికీ ప్రభుత్వం రాజకీయ స్వార్థంతో రూ. 400 కోట్లతో జరగాల్సిన మరమ్మతులను కావాలనే తొక్కిపెట్టిందని ఆరోపించారు. ప్రస్తుతం గోదావరిలో వేలాది టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని, మేడిగడ్డ తో అవసరం లేకుండా కన్నెపల్లి పంపుహౌస్ నుంచే నేరుగా నీటిని తరలించే అవకాశం ఉన్నా సీఎం రేవంత్ రెడ్డికి ఆ సోయి లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే గతంలో మిడ్ మానేరు, ఎస్ఆర్ఎస్పీ, అప్పర్ మానేరు నిండాయని, వరి ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటి తెలంగాణ నెంబర్ వన్ స్థానానికి చేరిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సుంకిశాల గోడ కూలడం, వట్టెం పంపుహౌస్ కొట్టుకుపోవడం, ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించినా మృతదేహాలను తీయలేని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఇక కేసీఆర్‌పై ఉన్న కక్షతోనే రైతులకు నీళ్లివ్వకుండా గోస పెడుతున్నారని, నీళ్లిస్తే ఉచిత కరెంట్, బోనస్, యూరియా ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే రేవంత్ రెడ్డి ఎన్డీఎస్ఏను అడ్డం పెట్టుకుని కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇచ్చిన కేసీఆర్ వరమైతే.. రేవంత్ రెడ్డి తెలంగాణకు పట్టిన శనేశ్వరమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు కేవలం వారం రోజుల పాటు కాళేశ్వరం బాధ్యతలు అప్పగిస్తే తెలంగాణ అంతటా నీళ్లు పారించి చూపిస్తామని సవాల్ విసిరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కన్నెపల్లి పంపులను ఆన్ చేయాలని లేదంటే రాబోయే రోజుల్లో 50 వేల మంది రైతులతో కలిసి కన్నెపల్లి ప్రాజెక్టును ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**మిత్తితో చెల్లిష్టామని కాంగ్రెస్ కు తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరిక**

**కెసిఆర్ హయాంలో అప్పుల పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలని ధ్వజం**

**ఎస్ఐఆర్ పై అప్రమత్తం గా ఉండాలని క్యాడర్ కు సూచన**



మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి బూతు భాష

మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తలసాని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు గురించి ప్రజలు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే.. రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రి అనే విషయాన్ని మరిచిపోయి అడ్డగోలుగా బూతు భాష మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డికి నిద్రపట్టదని ఎద్దేవా చేశారు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ బీఆర్ఎస్ అని, అటువంటి కేసీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. చర్చలకు సవాల్ విసిరితే సమాధానం చెప్పలేక హరీష్ రావును అక్రమంగా అరెస్ట్ చేయించారని దుయ్యబట్టారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అధికార దుర్విని యోగానికి పాల్పడిందని ఆరోపించారు.

ఓటర్ల నమోదుపై అప్రమత్తంగా ఉండాలి:

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ బూత్ లెవెల్ ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తలసాని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించేలా చూడాలన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన హక్కు అని, దొంగ ఓట్లను గుర్తించి తొలగించేలా పని చేయాలని సూచించారు. కొన్ని వర్గాల ఓట్లను తొలగించడమే లక్ష్యంగా బీజేపీ ప్రయత్నిస్తోందని, అర్హులైన వారి ఓట్లు తొలగిపోకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ ప్రక్రియలో ప్రజలు సైతం స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు.

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, తలసాని జోష్యం :పార్టీ నాయకులంతా ఐక్యంగా ఉండి, పార్టీ బలోపేతానికి బాధ్యతగా కృషి చేయాలని తలసాని కోరారు. ప్రజల అభిమానం, ఆదరణ పొందిన వారికే రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేసే అవకాశం లభిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. హామీల అమలుపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన ఎక్కువ కాలం సాగదని.. రెండున్నరేళ్ల తర్వాత మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తలసాని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకుల అక్రమాలను, అన్యాయాలను మిత్తీతో సహా తిరిగి చెల్లిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ వానిదేవి, మాగంటి సునీత, రావుల శ్రీధర్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఇందిరా పార్క్ వద్ద జరగబోయే మహాధర్నాను విజయవంతం చేయాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి**

మహేశ్వరం, జులై 5, (ప్రజా కలం)

ఇందిరా పార్క్ వద్ద జరగబోయే మహాధర్నాలో ఇల్లు లేని పేదవారు ఇండ్లు ఉండి పట్టాలు లేని వారు ఇల్లు లేక ఇబ్బంది పడుతూ కిరాయి కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్న పేదలు ఈ ధర్నాలో పాల్గొని ప్రభుత్వమం ఎలక్షన్స్ ముందు చెప్పిన మాటలను గుర్తుచేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా అందరూ కలిసికట్టుగా ఇంద్ర పార్క్ వద్దకు రావాలని భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. పేదల పక్షాన నిలబడి ముక్తకంఠంతో ప్రభుత్వానికి హెచ్చరిక చేయాలని పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని పేదవాడు ఎక్కడైతే ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకొని ఉన్నారు వారికి అక్కడే పట్టాలి ఇస్తామని ఎన్నో కల్లబొల్లి మాటలు చెప్పి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడు 60 గజాలలో గుడిసెలు వేసుకుంటే బులోజాలు పెట్టి రాత్రికి రాత్రి దొంగల్లా మీద పడి గుడిసెలు కూల్చి నీడ లేకుండా చేసినారు. పేదవానికి ఇండ్ల జాగాలు పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేవరకు పేదవాడు ప్రభుత్వ జాగాలో గుడిసె వేసుకుంటే అక్కడే పేదవానికి పట్టా ఇచ్చేంతవరకు ఈ ప్రభుత్వాన్ని నిలదీయాలని అంతవరకు మన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రభుత్వం మెడలు వంచి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు.

# మూడు అక్షరాల కోసం పోరాటం

## సెంటిమెంట్ కోసం ఆరాటం,అడ్డంకులతో ఆటంకం

మొదటి పేజీ తరువాయి...

టీఆర్ఎస్ పేరును వాడుకుంటే ప్రజలు మొగ్గు చూపుతారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జెండా ఎగరవేసి అధికారంలోకి వస్తామని కవిత ధీమాతో చెబుతున్నారు. కానీ కవిత ఎత్తులను చిత్తు చేసేలా ప్రణాళికల్లో భాగంగానే ఇదంతా నడివిస్తున్నట్లు సమాచారం. కాగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ పేరును వాడుతున్నారంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి వందలాది ఫిర్యాదులు చేశారా? లేదా అన్నది తెలియాల్సి ఉన్నది. కవిత పార్టీ పేరు మార్చాల్సిందేనని, ఆ సంక్షిప్త నామాన్ని అనుమతించవద్దని ఈసీపై ఒత్తిడి పెంచుతున్నారా? అన్న అనుమానం తెర మీదికి వస్తుంది. మరోవైపు కవిత మాత్రం ఈ అభ్యంత రాలను లెక్క చేయకుండా, ఈ అంశం పై చట్టపరంగా పోరాడేందుకు సిద్ధమవుతున్నారు. కేసీఆర్ కూతురిగా, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీగా ఎదిగిన కవిత ఒక్కసారిగా పార్టీ వీడటం సదరు పార్టీ కి తీరని లోటుగా మారిందని, టీఆర్ ఎస్ పేరుతో రాజకీయ చేస్తే ఆ పార్టీ భారీ మూల్యం తప్పదనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. టీఆర్ఎస్ పై కవిత చేస్తున్న పోరాటం ఫలిస్తుందా? లేక ఫిర్యాదులు, అభ్యంతరాలు ఇచ్చిన వారు నెగ్గుతారా అన్నది తెలియా ల్సి ఉంది. తాజాగా టీఆర్ఎస్ పేరు కోసం కవిత చేస్తున్న పోరాటం అటు ఈసీ వద్ద, ఇటు తెలంగాణ రాజకీయ క్షేత్రంలో సరికొత్త యుద్ధానికి తెరలేపిందని చెప్పక తప్పదు.

# పాములపర్తి బొడ్రాయి మహోత్సవానికి రూ.25 వేల విరాళం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి





గజ్వేల్ నియోజకవర్గం: 05 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మార్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ఠాపన మహోత్సవానికి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి తన వంతు సహాయంగా రూ. 25,000 (ఇరవై ఐదు వేల రూపాయలు) ఆర్థిక విరాళాన్ని అందజేశారు. గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు స్పందించిన ఆయన, ఈ పండుగ అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఈ మొత్తాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ పాములపర్తి గ్రామ దైవ కార్యానికి పిలవగానే స్పందించి, పెద్ద మనసుతో ఆర్థిక సాయం అందించిన వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డికి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన వ్యాపార రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయన కుటుంబానికి ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల మాజీ ఎంపీపి పాండు గౌడ్, గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్, మాజీ నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హనుమంతరావు, మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, ఉప సర్పంచ్ జట్టు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాంసాగర్‌లో మృతురాలి కుటుంబానికి ముదిరాజ్ కులస్తులు రూ.10 వేల ఆర్థిక సహాయం.

సిద్దిపేట ప్రజాకలం జూలై 05:

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామానికి చెందిన సంపాయి కార్మికురాలు నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ముదిరాజ్ కులస్తులు ఆదివారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి, తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా



మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10,000/- నగదును అందజేశారు. కుటుంబ పెద్దలకు ధైర్యం చెబుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి ముదిరాజ్ కులస్తులు ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, కులస్తులు, స్థానిక యువకులు, మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ వాళ్లు కమీషన్ల కోసం కాళేశ్వరం కడితే

# మేము పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు కడుతున్నాం

**కన్నెపల్లి పర్యటనలో కేటీఆర్ వ్యాఖ్యలకు**

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘాటు కౌంటర్**

మొదటి పేజీ తరువాయి...

అందుకే నేడు తెలంగాణ ప్రజలు వారిని అధికారానికి దూరం చేశారు" అని మంత్రి వ్యాఖ్యానించారు.

కాళేశ్వరం ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, కమీషన్ల కోసమే నిర్మించడం వల్లే నేడు మరమ్మతుల అవసరం వచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. "అసలు రిపేరు చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? మీ అవినీతి, మీ కక్కుర్తే దానికి కారణం కాదా? మీరు నాసిరకం నిర్మాణాలు చేసి కూల్చేసి... ఇప్పుడు వాటిని ప్రభుత్వం బాగు చేయలేదని విమర్శించడం హాస్యాస్పదం" అని మండిపడ్డారు.

కన్నెపల్లిలోకి వెళ్లి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, వాస్తవాలను దాచిపెట్టి అబద్ధాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న వారి ప్రయత్నాలు ఇక ఫలించవని అన్నారు.

తెలంగాణ ప్రజల రక్తాన్ని, చెమటను దోచుకుని వేల కోట్ల అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్‌కు పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం, రైతు సంక్షేమం, మహిళల సాధికారత, ఉపాధి కల్పన వంటి సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తోందని, కమీషన్ల కోసం కాదు.. ప్రజల కోసం పాలన సాగిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం - అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత.



ఖమ్మం/ కల్లూరు జూలై 05( ప్రజా కలం న్యూస్ )

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు లలోనె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కల్లూరు మండలం చిన్నకోరుకొండ గ్రామంలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న చిన్నకోరుకొండి - కిష్టారం మరియు వైరా - నెమలి రహదారులు మధ్య ఉన్న లింక్ రోడ్ కు, తర్వాత రూ. 6కోట్ల 30లక్షల వ్యయంతో లోకవరం పెనుబల్లి రహదారి పై హైలెవల్ బ్రిడ్జి పనులకు ఆనతరం నగరాభివృద్ధి లో భాగంగా కల్లూరు ప్రధాన రహదారి లో రూ.93 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు, అలాగే తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద రూ.8కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం నుండి అశ్వరావు పేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రజలు అందించిన ఆశీస్సులు, దీవెనల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పాలన కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గతంలో పేదలకు అందని సన్న బియ్యాన్ని ఇప్పుడు రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితిని మార్చి అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6 వేల చొప్పున టిగ్..టిగ్ అనె మెసేజ్ ద్వారా జమ అవుతున్నాయని, రెండు మూడు రోజుల్లో పూర్తిగా అందరికీ జమ అవుతాయని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. తాను కల్లూరు మండలంలో పుట్టి పెరిగిన వ్యక్తినని, పాలేరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం కూడా తన సొంత ప్రాంతమేనని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ రూ.15 కోట్ల పనులతోనే అభివృద్ధి ఆగిపోదని, కొత్త మున్సిపాలిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. పేదల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

(గద్వాల ప్రతినిధి) ప్రజా కలం జూలై 5

జోగులాంబ గద్వాల జిల్లా కె. టి దొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం, నవగ్రహాలు బొడ్రాయి ప్రతిష్టలు సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి,గుడి తప్పనిసరిగా ఉండాలి గ్రామలో దేవాలయాలు ఉ ఒడడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామంలో అందరూ కలిసి, మెలిసి ఉండాలి దేవాలయ అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపడుతున్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్యతతో ఆ దైవ అనుగ్రహం తో గ్రామ , అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు ఉరుకుందు, మైలగడ్డ చంద్రశేఖర్, రంగారెడ్డి, వెంకటేష్, మహాదేవ్ , వీరేష్, రంగస్వామి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం

తల్లాడ, జూలై 4: ( ప్రజా కలం న్యూస్):

నిస్వార్థ ప్రజా సేవకు స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ సర్పంచ్ దుగ్గిదేవర నరసయ్య నిలువెత్తు నిదర్శనమని తల్లాడ మండల విద్యాశాఖాధికారి నెమ్మకంటి దామోదరప్రసాద్



కొనియాడారు. శనివారం మల్లారం ప్రాథమిక పాఠశాలలో దుగ్గిదేవర నరసయ్య వర్థంతి సందర్భంగా పాఠశాల దత్తత స్వీకర్త దుగ్గిదేవర శ్రీరఘునందన్ సహకారంతో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం నరసయ్య నిర్విరామంగా కృషి చేశారని వివరించారు. నరసయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రాథమిక పాఠశాలను శ్రీరఘునందన్ దత్తత తీసుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బి.హరిబాబు,దుగ్గిదేవర వెంకటలాల్, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## జులై 7న గ్రామ గ్రామాన మాదిగల ఆత్మగౌరవ ఎం.ర్.పి.ఎస్ జెండా ఎగరాలి

### ఎం. ర్. పి. ఎస్ నందిగామ మండల ఇంచార్జి చెన్నగళ్ళ అశోక్ మాదిగ

( నందిగామ జులై 05 ప్రజా కలం ప్రతినిధి )

నందిగామ మండల ఎం.ర్. పి. ఎస్ కో ఇంచార్జి కార్మురి సాయి ఎం.ర్. పి. ఎస్ నాయకులు జంగారి రమేష్ జులై 7 మంగళవారం 32వ ఎం.ర్.పిఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు మాదిగల మహనీయుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా నందిగామ మండలంలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని నందిగామ మండల ఎం.ర్.పి.ఎస్ నాయకుల సమావేశం లో చెన్నగళ్ళ అశోక్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎం.ర్. పి. ఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని 32 సంవత్సరాల పోరాటంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్యం చేరేంతవరకు పోరాడి మాదిగ జాతికి హక్కులని ఆత్మ గౌరవం తీసుకొచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో వర్గీకరణ సాధించుకొని మాదిగ మరియు మాదిగ ఉప కులాల పిల్లలకు విద్య ఉద్యోగ రంగంలో అందుకుంటున్న ఈ సమయంలో జరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో పండగ వాతావరణంల నిర్వహించాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు

# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించాలి: సిపిఎం డిమాండ్



ప్రజా కలం జులై 5 (గద్వాల ప్రతినిధి)

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు సొంత భవనాన్ని నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను,ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి, కళాశాల వసతి గృహాలను,ఓపెన్ డిగ్రీ విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపివేసిన విద్యార్థుల కోసం,అనాథ విద్యార్థుల కోసం ఉపయోగపడే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహానికి సొంత భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం డిఆర్డిఏ కు సంబంధించిన భవనంలో ఉన్నారని ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విషపురుగులు సంచరిస్తున్నాయని, గతంలో విద్యార్థులు విషపురుగులు బారిన పడిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. హిందీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నట్టు తమ దృష్టికి తెచ్చారన్నారు. ప్రస్తుతం 110 మంది విద్యార్థులు ఉన్న ఈ రెసిడెన్షియల్ లో నాలుగు నుండి 8 తరగతి వరకు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారని, సొంత భవనాన్ని నిర్మించితే పదవ తరగతి వరకు విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందన్నారు. ఎస్టీ బాలుర వసతి గృహ విద్యార్థులకు ఇప్పటివరకు నోట్ పుస్తకాలు అందలేదని తెలిపారు. బాలుర వసతి గృహం పక్కన ఉన్న మురుగు కాల్వ వల్ల విద్యార్థులు తీవ్ర దుర్వాసన వచ్చి రోగాల బారిన పడుతున్నట్లు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర కళాశాల వసతి గృహం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నదని ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నదని తక్షణమే నూతన భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భవనంలో అక్కడక్కడ పెచ్చులు ఊడుతున్నాయని విద్యార్థులకు ఏటువంటి ప్రాణహాని జరిగినా అధికారం యంత్రాంగం, ప్రభుత్వానికి బాధ్యత అని హెచ్చరించారు. ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ ప్రారంభించలేదని, తీవ్ర మంచినీటి సమస్య ఉందని విద్యార్థులు తమ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓపెన్ డిగ్రీలో కేవలం ఆర్ట్స్ వారికి మాత్రమే క్లాసులు జరుగుతున్నాయని సైన్స్ విద్యార్థులు తరగతుల కోసం మహబూబ్ నగర్ కు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా కేంద్రంలో ఓపెన్ పీజీని ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకువస్తే పీజీ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం ఉ ఒడదని తమ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్న, బషీర్,ఎల్లప్ప పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ -నిరుద్యోగులకు శుభవార్త

## 7,437 పోలీస్ పోస్టుల భర్తీకి భారీ నోటిఫికేషన్ రెడీ




( షాద్నగర్ జులై 05 ప్రజా కలం ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోలీస్ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు త్వరలోనే తీపి కబురు అందించనుంది. రాష్ట్ర పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న మొత్తం 7,437 పోస్టుల భర్తీకి సంబంధించి భారీ నోటిఫికేషన్‌ను జారీ చేసేందుకు రిక్రూట్మెంట్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ సైతం ఇప్పటికే సిద్ధమైంది.

ఈ భారీ నియామక ప్రక్రియను పక్కా ప్రణాళికతో పూర్తి చేసేందుకు బోర్డు కసరత్తు ముమ్మరం చేసింది. ఈ మొత్తం 7,437 పోస్టులలో వివిధ విభాగాలకు సంబంధించిన ఖాళీలను భర్తీ చేయనున్నారు. అందులో అత్యధికంగా 3,697 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు, 1,052 ఏఆర్ (AR) కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. వీటితో పాటు యువత ఎంతగానో ఎదురుచూసే 148 సివిల్ సబ్ ఇన్స్పెక్టర్ (SI) పోస్టులను సైతం ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు.

అలాగే, భద్రతా విభాగమైన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (SPF)లో అత్యధికంగా 1,380 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. పోలీస్ శాఖతో పాటు జైళ్ల శాఖ, ఫైర్ (అగ్నిమాపక) డిపార్ట్మెంట్‌లకు సంబంధించిన వార్డెన్ల పోస్టులను కూడా ఈ సింగిల్ నోటిఫికేషన్ పరిధిలోనే భర్తీ చేసేందుకు బోర్డు తుది నిర్ణయం తీసుకుంది. నోటిఫికేషన్ విడుదలకు సంబంధించిన డ్రాఫ్ట్ కాపీని రిక్రూట్మెంట్ బోర్డు ఇప్పటికే క్షుణ్ణంగా పరిశీలించిందని, అన్నీ సవ్యంగా ఉన్నందున చాలా త్వరలోనే అధికారికంగా నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఛైర్మన్ శ్రీనివాసరావు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ ఉద్యోగాల కోసం తీవ్రంగా శ్రమిస్తూ, కోచింగ్ తీసుకుంటున్న వేలాది మంది అభ్యర్థుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

# 24వ వార్డులో వీధి కుక్కల బెడద

## బెంబేలెత్తుతున్న కాలనీవాసులు

## -పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు



ప్రజా కలం జులై 5 (గద్వాల ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపాలిటీలోని 24వ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలోని కాలనీలో వీధికుక్కలు గుంపులుగా తిరుగుతూ ఒకదానితో ఒకటి పోట్లాడుతూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. 24వ వార్డు కౌన్సిలర్ కు ఎన్నిసార్లు సమస్యను తెలిపినా ఎలాంటి చర్యలు లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కుక్కలను పట్టించే చర్యలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపిస్తున్నారు. కుక్కల సమస్యతో పాటు వార్డులో వీధిలైట్లు కూడా సరిగా వెలగకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రజల ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయి. మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్ ఉన్నప్పటికీ ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే వారి వల్ల ప్రయోజనం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించి కాలనీ సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ

### -జిల్లాలో 1.81 లక్షల మందికిపైగా రైతులకు రూ.222.42 కోట్ల పెట్టుబడి సాయం

### -అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందేలా ప్రత్యేక చర్యలు - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నిర్మల్ జూలై 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

వానాకాలం--2026 సీజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద నిర్మల్ జిల్లాలో అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని నేరుగా జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 4వ తేదీ నాటికి జిల్లాలో 1,81,379 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ. 222.42 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. సాగు ప్రారంభ దశలోనే రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, సకాలంలో వ్యవసాయ పనులు చేపట్టేందుకు అవసరమైన ఆర్థిక చేయూత అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిధుల విడుదల కొనసాగుతోందని పేర్కొన్నారు. ముథోల్ నియోజకవర్గంలో 85,468 మంది రైతులకు రూ. 118.34 కోట్లు, ఖానాపూర్ నియోజకవర్గంలో 62,632 మంది రైతులకు రూ. 75.31 కోట్లు, నిర్మల్ నియోజకవర్గంలో 63,752 మంది రైతులకు రూ. 69.37 కోట్లు వారి ఖాతాల్లో జమ అయినట్లు ఆయన వెల్లడించారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక పర్యవేక్షణతో చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, సాంకేతిక లేదా పరిపాలనా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఏబీవీపీ పెద్ద శంకరంపేట మండల కన్వీనర్‌గా విష్ణువర్ధన్

పెద్ద శంకరంపేట, జూలై 6 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పెద్ద శంకరంపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన మండల కమిటీని ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్ పటేల్ హాజరై విద్యార్థి పరిషత్ జాతీయ పునర్నిర్మాణంలో పోషిస్తున్న పాత్ర, సంస్థ లక్ష్యాలను కార్యకర్తలకు వివరించారు. అనంతరం నూతన మండల కమిటీని ప్రకటించారు. మండల కన్వీనర్‌గా విష్ణువర్ధన్, కో-కన్వీనర్‌గా అజయ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా శ్రీధర్, హాస్టల్ కన్వీనర్‌గా కార్తిక్, హాస్టల్ కో-కన్వీనర్‌గా కళ్యాణ్‌ను నియమించారు. అలాగే పలువురు కార్యకర్తలను మండల కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. నూతన మండల కన్వీనర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



# వైభవంగా అమ్మవారి ఉత్సవమూర్తుల ప్రతిష్టాపన

## - బాసర ఆలయంలో పునర్నిర్మాణంనికి ఇది మరో ఘట్టం -వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు
## - ప్రత్యమయంగా బాలలయంలో దర్శన ఏర్పాట్లు - కళపకర్షణ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

నిర్మల్ జూలై 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

దక్షిణ భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి నిర్మల్ జిల్లా బాసరలో ఉండగా ఎన్నో దశాబ్దాల కల ఈవేళ నెరవేర్చుడంతో ఆలయ పునర్నిర్మాణ పనులు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అధికారులతో ప్రారంభించడంతో పాటు ఆలయంలోని పేకోదమున అలంకరణ అభిషేక పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం వరకు స్థానిక గ్రామస్తులతో పాటు భక్తులకు దర్శన సౌభాగ్యం కలిగించడం పట్ల సుధీర దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. రెండవ దశబ్ద కాలంలో నిర్మించిన ఈ ఆలయం గతంలో చో లకుల రాజ్యంలో నిర్మించినట్లు పురాణం చెబుతుంది ఇప్పుడు కొన్ని కోట్ల వ్యయంతో దాతల సహకారంతో పూర్ణ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో నూతన ఆలయం నిర్మించే వరకు సాంప్రదాయ పద్ధతిలో భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. పుణ్యక్షేత్రం బాసర అమ్మవారి



ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా ఆదివారం, నిర్వహించిన కలపకర్షణ పూజలు శృంగేరి పీఠాధిపతి శిష్య బృందం వేద పండితుల వేదమంత్రాలు మధ్య అమ్మవారి ఉత్సవమూర్తులను బాలాలయంలోకి తీసుకువెళ్లే సమయంలో స్థానిక పేద పండితులు తోపాటు వేదమంత్రల ఘోషలతో ఉత్సవమూర్తులను తీసుకెళ్లి బాలలయంలో అభిషేకం అలంకరణ గణపతి కల పకర్షణ పూర్ణాహుతితో ముగించి అనంతరం ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిష్టించడం జరిగింది. అనంతరం ఆలయ కార్యనిర్వాణాధికారిని అంజన దేవి తోపాటు స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్ సంజు పూజారి ఆదేశాల మేరకు బాలలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలతో పాటు ప్రత్యేక ఆక్షరభ్యాసాలు అదేవిధంగా ధ్యాన మందిరంలో 150 రూపాయల అక్షరాభ్యాసాలు యధావిధిగా కొనసాగుతాయని నేరుగా దర్శనం చేసుకోవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా మహంకాళి అమ్మవారితోపాటు ప్రధాన ఆలయం గర్భగుడిలో ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో భక్తులు గమనించి బాలలయంలోని ప్రత్యేక పూజలు కొనసాగించాలని పునర్నిర్మాణ పనులు భాగంగా అందరు సహకరించి ఆదాయానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే అన్ని రకాల ప్రత్యేక భారీకేడ్లు నిర్మించడం జరిగిందని భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సులభంగా దర్శనాలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, ఏఈఓ గంగ శ్రీనివాస్, సూపర్డెంట్ శివరాజ్, సంజీవరావు, నారాయణ పటేల్, సాయిలు, రాజేందర్, బాసర మండల బిజెపి అధ్యక్షులు పుట్నాల సాయినాథ్ పటేల్ వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు అధికారులు భక్తులు భారీ సంఖ్యలు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల

ప్రజా కలం జులై 5 (గద్వాల ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోని పల్లి, మల్దకల్, ఎల్కూర్, తాటికుంట గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నాయకులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయటానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. మొదటి విడతలో మంజూరైన మండలంలో 470 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, సర్పంచులు తూమ్ కృష్ణారెడ్డి, వినోద్, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, నాయకులు చక్రధర్ రెడ్డి, మైలగడ్డ చంద్రశేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటన్న, భాను ప్రకాశ్ రెడ్డి, రామకృష్ణ, రాంగోపాల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు...

నిర్మల్ జూలై 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కుబీర్ మండలంలోని పల్సి గ్రామం నుండి సుమారు 80 కు పైగా నాయకులు బిజెపి పార్టీని వీడి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో అమలుపరుస్తున్న ప్రజ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పల్సి నాయకులు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న స్థానిక స్థానిక ఎమ్మెల్యే మాకు ఎలక్షన్ టైం లో ఎలాగైనా మీకు మండలం చేస్తానని చెప్పి మాట ఇచ్చి బాండ్ పేపర్ కూడా రాసి ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు గడిచిన కనీసం దాని గురించి అడుగుదామని అన్నా ఊరికి రమ్మని పిలిచిన వచ్చి ఇలా వెళ్ళిపోతున్నారు తప్ప మమ్మల్ని పట్టించుకుంటడం లేదు అని అన్నారు. మా గ్రామంలో జరిగిన అభివృద్ధి మాజీ శాసనసభ్యులు జి.విట్టల్ రెడ్డి ఉన్నప్పుడు జరిగిందే అని తర్వాత ఈ రెండున్నర సంవత్సరాలలో ఏ పని కూడా చేయలేదని




అన్నారు లండవాగు ప్రధాన సమస్యగా ఉండే దానిని మాజీ శాసనసభ్యులు రెడ్డి పరిష్కరించారని అలాగే సుమారు 40 లక్షల రూపాయలతో కళ్యాణమండపం, గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు, కుల సంఘ భవనాలకు నిధులు, మార్కెట్ గోదాములు రైతులు పంటలు భద్రపరుచుకునే స్థలం,మందిరములు, గ్రామపంచాయతీ బిల్డింగ్, స్కూల్లో అదనపు గదుల నిర్మాణం, ఇంకా ఇతర పనులు ఎన్నో కూడా గౌరవ మాజీ ఎమ్మెల్యే హయాంలో అయ్యాయని అన్నారు.

మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ పేద మధ్యతరగతి వారికి తీవ్ర అన్యాయం చేసిందని, మనమంతా కలిసి రామ మందిరం నిర్మాణం జరుపుకుంటే అయోధ్యలో అక్కడ కూడా సుమారు 200 కోట్లకు పైగా అయోధ్య రామ మందిరం యొక్క విరాళాలు పక్కదారి వెళ్లిన వేణి మనం ప్రతి రోజు వార్తలు చూస్తున్నాము. కానీ దానిపై ఒక్క బీజేపీ వారు కూడా స్పందించలేదు. మన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల పక్షాన నిలబడి బిజెపి ప్రభుత్వానికి ఎక్కడిదక్కడ నిలదీస్తున్నారు. మనమందరం కలిసికట్టుగా ఉండి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడవే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.

పల్సి గ్రామ మాజీ సర్పంచ్ రాముల రాజేష్, జల్కా బోజవ్వ, తీగలవారు కామాజీ వార్డ్ మెంబర్, తీగల ప్రవీణ్, పాల రాకేష్,టేకుల పోతన్న, మధునాకర్ పోతన్న, ముజేకర్ మాణిక్ రావు,గజ్జరం, మధునాకర్ దత్త్రాద్రి, దత్త్రాద్రి, సాయినాథ్, మేత్రి దత్తు, గన్నారం లక్ష్మణ్,మేత్రిపోతున్న,ముజేకర్ భోజన్న, భోజన్న, బర్ల సాయినాథ్, దడ్ల రవి, మోనాజీ,తీగల పోతన్న, తోట దత్తు, మునేశ్వర్ సాకలి,సాయినాథ్, తీగల ముత్తన్న,బొమ్మెడ రాజు, ముధోల్ భూమన్న, కామటి భోజన్న, కే దళిత్,జుట్టు రాజేశ్వర్,పురం శెట్టి రెడ్డి,రఘు సింగ్, శాలివార్ రాజు,గణేష్, పవనం దొండోబా, టపాజీ బొమ్మన్న,షర్డ లక్ష్మణ్, సాయినాథ్,చాకలి రాములు,గంగాధర్, గణపతి,లక్ష్మీ,విట్టల్ లక్ష్మీ, వెంకటి,అశోక్ దత్తు పటేల్, గోకల ఈశ్వర్, మంచు హన్మాండ్లు, మైసజీ, వడ్ల భూషణ్, వడ్ల గంగాధర్, భూమన్న పటేల్,ప్రశాంత్ తోకల, పెద్దన్న,పురం శెట్టి రాజు, శంకర్, వడ్ల సాయినాథ్,లాలాజ సాయినాథ్ రాహుల్ కొట్టి హన్మాండ్లు, సందులు నరసయ్య ఇంకా సీనియర్ నాయకులకు మాజీ శాసనసభ్యులు జీ.విట్టల్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదారంగా స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనేలు కళ్యాణ్ కుబీర్ గ్రామ సర్పంచ్ కందూర్ సాయినాథ్ మాజీ జెడ్పిటిసి శంకర్ చౌహన్ మాజీ పిఎస్ఏ చైర్మన్ రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ సూది రాజన్న, ఏంసి వైస్ చైర్మన్ హైమద్,మాజీ ఏఎంసీ చైర్మన్ కందూరు సాయినాథ్, కుబేర్ మాజీ సర్పంచ్ విజయ్, మాజీ ఎంపిటిసి నాగలింగం,పిరజీ మల్లేష్ యాదవ్, మైనార్టీ నాయకులు జావిద్ సర్పంచులు మెట్టు లక్ష్మి,దేవేందర్, నరసింహ, అగ్గు మారుతీ,బిక్కు, ఏఎంసి డైరెక్టర్ లు,మండల సర్పంచులు మాజీ సర్పంచులు బంక ఆనంద్, మహిపాల్ రెడ్డి, బాల ఆనంద్ ఎంపీటీసీలు మాజీ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# వీరాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పూజలు చేసిన సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీరకృష్ణ దంపతులు..

తల్లాడ, జూలై 5 (ప్రజా కలం న్యూస్ ):

తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో వీరాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట



మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల నాయకులు కోడూరు వీర కృష్ణ దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారులు వారికి సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. గ్రామంలో ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఉండటంతో ఆడబిడ్డలతో ఆ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# బాసర ఆలయ అభివృద్ధికి అంకురార్పణ

## - ఆలయ పునిర్మాణ పనులు ప్రారంభం - ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్
## - పనులు ప్రారంభించిన ఆలయ పునర్నిర్మాణ దాత పద్మప్రియ సునంద్ దంపతులు

నిర్మల్ జూలై 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు ఉత్తర భారత దేశంలో జమ్ము కాశ్మీర్లో ఉండగా దక్షిణ భారత దేశంలో తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లా బాసరలో కలదు గత మూడు దశాబ్దాల కల ఈరోజు నెరవేరిందని ఎందరో ఆలయం అభివృద్ధి పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు ఈ ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాదని ఆశ భవం వ్యక్తం చేస్తూ,ఎన్నో రోజుల కల నెరవేరనున్న ఆ కళ వేళ ఆదివారం నెరవేర్చింది. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మానం జరగడం, ఆలయ అభివృద్ధి.. ఈ పనులను దాతలు సురపనేని సునంద పద్మ ప్రియ దంపతులు తో పాటు శృంగేరి పీఠాధిపతులు శిష్య బృందంతో స్థానిక ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ బాసర ఆలయ కార్యనిర్వహణ అధికారిని, అంజన దేవి, ఆలయ ఉత్తర గోపురానికి ఎదురుగా ఉన్న తోరణం వద్ద శాస్త్రృత్తంగా, భూమి పూజ నిర్వహించి పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు, ఆలయ వేద పండితులు ప్రవీణ్ పాట



సంజు పూజారి శృంగేరి పీఠాధిపతులు వేదమంత్రాల మధ్య ఈ కార్యం కొనసాగింది. అంతకుముందు ఆలయ పునర్నిర్మాణ పనులు భాగంగా అమ్మవార్లకు వేకోశమున అలంకరణ అభిషేకం నిర్వహించి మధ్యాహ్నం వరకు భక్తులకు అనుమతి ఇవ్వగా అనంతరం అమ్మవారి ఆలయ దర్శనం మధ్యాహ్నం వరకు ఏదో విధంగా కొనసాగించి తర్వాత దర్శనాలు నిలిపివేశారు. అదేవిధంగా పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 354 కోట్లునిధులు ఆలయ అభివృద్ధి కేటాయించడం, గర్భగుడి నిర్మాణానికి, మండప నిర్మాణానికి హైదరాబాద్ కు చెందిన దాత పద్మప్రియ సునంద్ దంపతులు 31 కోట్ల విరాళం ఇవ్వడంతో ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడ్డాయి. దేశంలోనే సుప్రసిద్ధ బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం ఆలయ పునర్నిర్మానంతో మరింత అభివృద్ధి కానుంది. ఎన్నో సమస్యల నుండి బాసర అభివృద్ధి జరగాలని, ఆలయ పునర్నిర్మానం జరగాలని భక్తులు పెద్ద మొత్తంలో కోరినా అది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హాయంలోనే సాధ్యమైందని పలువురు అంటున్నారు. 400 కోట్లతో ఆలయ అభివృద్ధి జరగడం అంటే బాసర ఇక మరింత అభివృద్ధి చెంది ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలగనుందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ పునర్నిర్మాణ దాత దంపతులను శాలువాతో సత్కరించి, పనులను వారితో ప్రారంభం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎప్పుడు లేని విధంగా నా హాయంలో ఆలయ పునః నిర్మాణం జరగడం అదృష్టంగా భావిస్తున్నానని, ఇది గొప్ప కార్యమని, అమ్మవారి క్షేత్రం నిర్మాణం కావడం ఎంతో పుణ్యఫలమని, నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైనప్పటినుండి ఆలయ అభివృద్ధిపైనే దృష్టి సారించడం జరిగిందని, పలుమార్లు శాసనసభలో మాట్లాడడం జరిగిందని, ప్రభుత్వం నిధులు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ పూజారులు, అధికారులను, శాలువాతో సత్కరించారు, మహాకార్యానికి అడుగులు పడడం పట్ల అమ్మవారి అనుగ్రహం ఉందని ఆయన తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. అంతేకాకుండా అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి నిధులు ఇవ్వడమే కాకుండా తమవంతు సహకారం చేయడం నా జన్మ సుకృతం అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి జరిగితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది, సరస్వతి క్షేత్రం మరింత దేదీప్యమానంగా వెలుగుతుందన్నారు.

# యువ కవి ధారా శ్రీకాంత్ కి విజయవాడలో ఘన సన్మానం.

పాలేరు జులై 05( ప్రజా కలం న్యూస్ )

శ్రీ శ్రీ కళావేదిక వారు విజయవాడ లో జరిగిన 169 వ ద్వి శతాధిక కవి సమ్మేళనం కృష్ణవేణి కవితోత్సవంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సాహితి సేవా సంస్థ 169 వ ద్వి శతాధిక కవి సమ్మేళనం కృష్ణవేణి కవితోత్సవంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన యువ కవి దారా శ్రీకాంత్,కార్యక్రమంలో పాల్గొని. మరణం సమాధానం కాదు ఓ మంచి కవిత్వాన్ని గానం చెయ్యటం జరిగింది .ఈ కార్యక్రమునకు దేశ, విదేశాల నుండి కవులు,కళాకారులు ,రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని సభలను విజయవంతం చెయ్యటం జరిగింది. కార్యక్రమంలో యువ కవి దారా శ్రీకాంత్ ని ఘనంగా సన్మానించటం జరిగింది. పలువురు కవులు దాదా శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలుపు మరిన్ని బహుమతులు పొందాలని అభినందించడం జరిగింది.





## చెన్నారంలో మృతుల కుటుంబాన్ని పరామర్శించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల.

పాలేరు జులై 05( ప్రజా కలం న్యూస్ )

నేలకొండపల్లి మండలం పరిధిలోని ఆదివారం చెన్నారం గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన కొక్కిరేణి వెంకటయ్య, తోళ్ల నాగయ్య, రేసు భద్రమ్మ, కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుల కుటుంబ సభ్యులు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఇన్ స్టా మార్ట్ డెలివరీ రైడర్లు తమ సమస్యలను పరిష్కరించాలని ఆందోళన.

ఖమ్మం జూలై 05 (ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలో పనిచేస్తున్న ఇన్ స్టా మార్ట్ డెలివరీ రైడర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టారు . కాల్వొడ్డు , జమ్మి బండ , మమత రోడ్డు ప్రాంతాల్లో



ఉన్న మూడు ఇన్స్టామార్ట్ స్టోర్ల ఎదుట నిరసన చేపట్టి , కంపెనీ యాజమాన్యం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు . దీని మీద ఆధారపడి సుమారు 200 నుండి 250 మంది వరకు ఉంటారని అన్నారు . పెట్రోల్ భత్యం , ప్రయాణ దూరానికి తగిన పారితోషికం , క్యాన్సిల్ అయిన ఆర్డర్లకు ఫీజు , కొత్త రైడర్ల నియామకం , వర్షాకాల సర్జ్ ఛార్జీలు , స్టోర్లలో తాగునీటి సౌకర్యం , హెల్త్ ఇన్సూరెన్స్ , కస్టమర్ సపోర్ట్ మెరుగుదలతో పాటు ఇతర సమస్యలు ఉన్నాయని టీం లీడర్లు తమ యొక్క విన్నపాన్ని స్టోర్ హెడ్ కు మరియు మేనేజర్ కు తెలియజేసి మా సమస్యలను పరిష్కరించే మార్గం చూడాలని అభ్యర్థించారు . పెట్రోల్ , డీజిల్ , నిత్యవసర సరుకులు పెరిగిపోవడం వల్ల చాలీచాలని జీతాలతో ఉన్నామని మా సమస్యలను అర్థం చేసుకుని సహకరించవలసిందిగా మేనేజ్మెంట్ , స్టోర్ హెడ్ , టీం లీడర్లను కోరారు . ఈ కార్యక్రమంలో యోగి , ప్రవీణ్ కుమార్ , నరేష్ , అశోక్ , వెంకట్ , వీర్ల గోపి , సురేష్ గన్నవరం , వెంకట్ మొదుగు , వీరబాబు , నాగరాజు , వాసు , సైదులు , నరేష్ , నవీన్ , కిషోర్ కుమార్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు .

## బోదులబండ ముత్యాలమ్మ తల్లి ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి
### ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం.

పాలేరు, జూలై 05( ప్రజా కలం న్యూస్)

నేలకొండపల్లి మండలం పరిధిలోని బోదులబండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి దుర్గ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాలేరు మాజీ శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకుని



తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి మరియు నిర్మాణ పనుల కోసం రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించి అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి

**-బోదులబండలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న శీనన్న**

**-అమ్మవారికి ప్రత్యేక పూజలు.. అర్చకుల వేదాశీర్వచనం**

**-భక్తులకు స్వయంగా వడ్డించి.. మహా అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రి.**

పాలేరు జులై 05( ప్రజా కలం న్యూస్ )

జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన



ఘనంగా ప్రారంభించి, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు.

– రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

పూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

# మండలంలో మంత్రి పొంగలేటి విస్తృత పర్యటన.

**-పర్యటనలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్.**

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుండేటి కేశవరెడ్డిని పరామర్శించిన మంత్రి పొంగులేటి.**

**-పెద్ద ఎత్తున పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు.**

తల్లాడ,జులై 5( ప్రజా కలం న్యూస్):

జననేత పొంగులేటి శీనన్న రాకతో తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామం ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో కనులపండువగా నిర్వహించిన వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి గాను ముఖ్య అతిథిగా మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమై , కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి వీరాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన వంతు సహాయర్థకంగా లక్ష రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి.

పూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు,గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి కేశవరెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని, ధైర్యంగా ఉండాలి అంటూ అన్నివేళలా నీకు అండగా ఉ



ంటానని ఎటువంటి సహాయం కావాలన్నా నేనున్నానంటూ హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు ప్రక్రియలో అవకతవకలు జరగకుండా బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

**-మాజీ మంత్రి డి.ఎస్. రెడ్యా నాయక్**

మరిపెడ/చిన్నగూడూరు ప్రజాకలం న్యూస్ జూలై 5

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి స్వగృహంలో మాజీ మంత్రి డి ఎస్ రెడ్యా నాయక్ విలేకరుల సమావేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున అప్పులు చేస్తూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల సంక్షేమం పేరుతో అప్పులు చేస్తున్న ప్రభుత్వం, ఆ నిధులను ఏ పనులకు వినియోగిస్తోందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు వాస్తవాలను వివరించాలని కోరారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అవసరమైన మేరకు అప్పులు చేసిందని, అయితే ఆ నిధులను పూర్తిగా ప్రజల ప్రయోజనాలకే వినియోగించిందని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి రైతు బంధు పథకం ద్వారా 11 విడతల్లో సుమారు రూ.73 వేల కోట్ల పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రైతు సంక్షేమాన్ని ఎప్పటికప్పుడు దృష్టిలో పెట్టుకుని అనేక నిర్ణయాలు తీసుకున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఆధునిక కలెక్టరేట్ భవనాలు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, వైద్య సేవల విస్తరణకు, విద్యా రంగ పురోగతికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టిన అనేక ప్రాజెక్టులు నేడు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతుల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రెడ్యానాయక్ ప్రశ్నించారు. రైతులకు అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టు విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, సాగునీటి వ్యవస్థ దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో పార్టీ శ్రేణులు ఓటర్ల నమోదు ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని, బూత్ స్థాయిలో నియమించిన పార్టీ ఏజెంట్లు బీఎల్ఓలతో కలిసి పనిచేస్తూ ప్రతి దరఖాస్తును పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని రెడ్యానాయక్ స్పష్టం చేశారు.



# ఇందిరమ్మ గృహ ప్రవేశాన్ని ప్రారంభించిన సర్పంచ్ జి. రాముడు

ప్రజా కలం జూలై 5 (గద్వాల ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని చర్ల గార్లపాడు గ్రామంలో బ్రహ్మ స్వామి గృహ పథకంలో మంజూరై నిర్మాణాలను పూర్తి చేసుకున్న గృహాన్ని ఎమ్మెల్యే బండ్ల



కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో సర్పంచ్ జి. రాముడు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రతిరోజు పరిశీలించామని అన్నారు. లబ్ధిదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ నిర్మాణాలను వేగవంతంగా పూర్తయ్యేందుకు తమ వంతు సహకారం అందించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడుదల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరి కొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. లబ్ధిదారి బ్రహ్మయ్య మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా మా సొంతింటి కల ప్రజా పాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చాలా సంతోషంగా ఉన్నది. మేము ఎల్లప్పుడూ సీఎం, మంత్రి ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.



# కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి రూ.1.02 కోట్లు మంజూరు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ ప్రాంగణంలో మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.02 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు కావడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ మల్టీపర్పస్ హాల్ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.02 కోట్ల నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈనిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సహకారం నిరంతరం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కే.ఎం.గౌరీష్, బట్ట పాలకృష్ణ, సీనియర్ నాయకులు దమ్మని శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ళ సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పిట్ల ప్రవీణ్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ కురుమ సంఘం చైర్మన్, బి.నర్సింహా, వైస్ చైర్మన్ బాలరాజ్, నర్సింహా, రమేష్, సలహాదారులు ఎన్.పెంటయ్య, నగేష్, ప్రతాప్, జి.సత్తయ్య, అధ్యకులు, నార్లకంటి బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సాయి కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎన్.చంద్రశేఖర్, బి.యాదగిరి, సి.నాగేందర్, ఎన్, విజయకృష్ణ, రామకృష్ణ జనరల్ సెక్రటరీ సి.మహేందర్, జాయింట్ సెక్రటరీ ఎన్.శంకర్, జి. మధు, ఎన్.బాలకృష్ణ, ఎన్.బీరప్ప, ఎన్. జగదీష్, మహిళా సెక్రటరీ కే.లక్ష్మి, కురుమ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమం పై ఓటర్ల కు సరైన అవగాహన కల్పించాలి - రంగారావు

కూకట్ పల్లి, జులై 05, ప్రజా కలం ప్రతినిధి:

శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయం నందు (ఎస్ ఐ ఆర్) ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా సర్వే ఫారంలను ఓటర్లకు అందజేసే విషయంలో గానీ సర్వేఫారంలను నింపే విషయములో గాని ఏర్పాటు చేసినటువంటి అవగాహన సదస్సు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల తో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ జూన్ 23 న మియాపూర్ నరేన్ గార్డెన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడిన వీడియోను వీక్షించిన అనంతరం బూత్ లెవెల్ ఆఫీసర్లు తో కలసి బి ఎల్ ఏ లు ఇంటింటికీ తిరిగి ఫామ్స్ అందజేసి వారికి పూర్తి వివరాలు తెలియజేసి ఫామ్స్ ను ఎలా నింపాలో వివరించి ఓటర్స్ కి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ పతాకాన్ని ప్రతి గ్రామంలో ఎగరవేయాలి

## ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ



మహేశ్వరం, జులై 05,(ప్రజా కలం)

సమాజ హితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ తత్వమని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించడమే కాక తమ పోరాటాల ద్వారా సమాజానికి అనేక సంక్షేమ ఫలితాలను అందించి రేపటి తరాల భవిష్యత్తుకు చెరగని చరిత్రను నిర్మించిన ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలని అందుకోసం జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బక్కని రవి మాదిగ మాట్లాడుతూ " తరతరాలుగా విద్యాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా వెనకబాటుతనానికి గురైన మాదిగ ప్రజలు విద్యా, విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని కోరారు. మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. జులై 07న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావమే కాదు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారి జన్మదినం కాబట్టి వారి జన్మదిన వేడుకలు ఘనంగా జరపాలని కోరారు. విద్యా ప్రాముఖ్యత మా సంఘ ప్రజల్ని చదువుపట్ల చైతన్యం చేస్తున్న మనం ప్రస్తుతం టెన్త్ ఇంటర్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించాలని కోరారు. విద్య ద్వారానే విముక్తి సాధ్యం కాబట్టి మన వర్గాల ప్రజల్ని విద్యపై చైతన్యం చేయాలని గుర్తు చేశారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్‌కు సన్మానం.

సిద్దిపేట ప్రజాకలం జూలై 05.

రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన జాల దుర్గాప్రసాద్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దుర్గాప్రసాద్ నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం



అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రజలకు చేరేలా కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి జాల దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామారం సర్పంచ్ ఉషిగారి స్వామి, మాజీ మండల అధ్యక్షుడు తప్పటి సుధాకర్, వడ్డేపల్లి గ్రామ అధ్యక్షుడు నిరుడి నర్సింలు, వడ్డేపల్లి బూత్ అధ్యక్షుడు చెట్టే కనకరాజు, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ విద్యా భవన్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

ఆల్వాల్, జులై 5:ప్రజాకలం ప్రతినిధి:

ఆల్వాల్ గ్రీన్‌ఫీల్డ్స్ కాలనీలోని శ్రీ నారాయణ విద్యా భవన్ పాఠశాల ప్రతిష్ఠాపన



మహోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు తెలిపారు. చిన్న వయస్సు నుంచే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు తమ కుటుంబాల్లో, సమాజంలో ట్రాఫిక్ నియమాల పై అవగాహన కల్పించే రాయబారులుగా మారాలని ఆయన పిలుపు నిచ్చారు. తల్లిదండ్రులు,స్నేహితులు నిబంధనలు పాటించేలా ప్రమాదాల నివారణ లో భాగస్వామ్యం చేయాలని వెళ్ళదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు పి.బి.రవీంద్రనాథన్, ప్రధాన కార్యదర్శి ఎం. పద్మనాభన్, విద్యా కార్యదర్శి రీనా విజయచంద్రన్, ప్రిన్సిపాల్ కె.వి. రాఘవచార్యులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# నవ వధువుకు పుస్తె మట్టెలు అందజేసిన - కౌన్సిలర్ గోలి మమత సంతోష్.

సిద్దిపేట ప్రజాకలం జూలై 05.

సమాజ సేవలో భాగంగా నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ మరోసారి తన సేవా



దృక్పథాన్ని చాటుకున్నారు. ఆదివారం రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సంద శ్యామల--అంజయ్య దంపతుల కుమార్తె సత్యలక్ష్మి వివాహానికి అవసరమైన పుస్తె మట్టెలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా లింగారెడ్డిపల్లి ఉపసర్పంచ్ తోట శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ గోలి మమత సంతోష్ ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అవసరమైన సమయంలో చేయూతనందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. నవ వధువుకు పుస్తె మట్టెలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ గ్రామ ప్రజల తరఫున ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే గ్రీన్ సిగ్నల్

పటాన్‌చెరు, జులై 5 (ప్రజా కలం) ప్రతినిధి

అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీని సమగ్ర అభివృద్ధి దిశగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం బీరంగూడ డివిజన్‌లోని మారుతి నగర్, మధురా నగర్ కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. భూగర్భ మురుగునీటి వ్యవస్థ, వర్షపు నీటి కాలువలు, సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కార్యనిర్వాహక ఇంజినీర్ సురేష్‌ను ఆదేశించారు. అవసరమైన నిధులు కేటాయించి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. బీరంగూడ శివాలయం కమానం వద్ద డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఉప ఇంజినీర్ వెంకటరమణకు సూచించారు.ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని, ప్రజలు కూడా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు నందారం నరసింహా గౌడ్, జగదీష్, రమేష్ గౌడ్, సునీత, లక్ష్మీకాంత్ రెడ్డి, దాసు, మల్లేష్, స్థానికులు పాల్గొన్నారు..



# పోచమ్మ సన్నిధిలో ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు

పటాన్‌చెరు, జులై 5 (ప్రజా కలం) ప్రతినిధి

బొల్లారం డివిజన్‌లోని శ్రీ పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో



బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ బాధ్యుడు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, పటాన్‌చెరు నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెంది సుభిక్షంగా వర్ధిల్లాలని ఆదర్శ్ రెడ్డి ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులను పలకరించి మహోత్సవ విశేషాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు..

## గ్రామ పంచాయతీ కి స్టైయిన్‌లెస్ స్టీల్ పాడె అందజేత

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 5(ప్రజాకలం) గ్రామ ప్రజల సౌకర్యార్థం 11వ వార్డు మాల సంఘం ఆధ్వర్యంలో గత నెలలో




మరణించిన భూరం వెంకటేష్ జ్ఞాపకార్థం శవ యాత్రకు అవసరమైన స్టైయిన్‌లెస్ స్టీల్ పాడే ను గ్రామ పంచాయతీకి అందజేశారు. చివరి యాత్ర సందర్భంగా మృతదేహాన్ని గౌరవప్రదంగా మోసుకెళ్లేందుకు ఈ స్టీల్ పాడె ఉపయోగపడుతుందని, భూరం వెంకటేష్ స్మారకార్థంగా దీనిని అందజేస్తున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేశ్, కోమిరెడ్డి మోహన్ రెడ్డి, బైన శ్రీనివాస్, మోర్తాడ్ మురళి, భూరం సురేష్, భూరం సంజీవ్, రాజు, రాజేశ్, రామచందర్, రవి, తిరుపతి, రాజ్ రామ్, కాయిత మహేశ్, నరేందర్, ప్రసాద్‌తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్ పై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి...

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 5 ప్రజాకలం : ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్ కార్యక్రమంపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలో ఆయన విలేకరులతో



మాట్లాడారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం పై దృష్టి సారించడంతో పాటు సర్ కార్యక్రమం పై పట్టణం లోని 17 బూతులలో పార్టీ స్థాయి నేతలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని గుర్తించడంతో పాటు చనిపోయిన వారిని గుర్తించి బూత్ లెవల్ ఆఫీసర్లకు సహకరించా లన్నారు. అలాగే పార్టీ నాయకులు బీఎల్వోలు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను నింపి ఇవ్వాలన్నారు. ఈ ఫారాలను ఎవరైనా నింపి ఇవ్వకపోతే తమ ఓటు హక్కు కోల్పోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్, పట్టణ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి శ్రీను, మాజీ అధ్యక్షులు సతీష్, యువ నాయకులు పండరి, బాణాపూర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు.

( వరంగల్/ పర్వతగిరి) జులై 05, ప్రజాకలం ప్రతినిధి.

ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలో నూతన హోటల్ ప్రారంభోత్సవంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు పాల్గొన్నారు. హోటల్ యజమాని దంపతులను శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ప్యాక్స్ వైస్ చైర్మన్ నవీన్, మాజీ ఎంపీపీ గంగాధర్ రావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు సర్వర్, ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ లు గోనె సంపత్, వంగాల రవీందర్, భీలు నాయక్, సమ్మయ్య నాయకులు సురేందర్ రావు ఏకాంతం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకుడు వీరాస్వామి కి నీవాళ్లు అర్పించిన మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు.

( వరంగల్/ పర్వతగిరి) జూలై 05, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు గాడుదాస్ వీరాస్వామి మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బిఆర్ఎస్ నాయకులు పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తుంగ రాజు, ఇస్లావత్ హరీశ్, బొట్ల వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోట్ల కిష్టయ్య, నాయకులు చింతపట్ల సునీల్ రావు, చిరుకొండ రమేష్, అంబటి కుమార్, బాసాని బిక్షపతి, బాసాని సునిల్, బోట్ల భాస్కర్, లు పరామర్శించి పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## మురికి కాలువలపై స్లాబులు వేస్తే చర్యలు కమిషనర్ శ్రీనివాస్ గౌడ్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 5 (ప్రజాకలం) మురికి కాలువలపై స్లాబ్ బిల్లలు వేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ 7వ, 8వ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, 7వ వార్డులో మురికి కాలువలను ఆక్రమించి స్లాబ్‌లు వేయడం వల్ల మురుగు నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. దీంతో పారిశుద్ధ్య సిబ్బంది స్లాబ్‌ల క్రిందికి వెళ్లి మురుగు నీటిని తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. అవసరమైతే అక్రమంగా వేసిన స్లాబ్‌లను తొలగిస్తామని, మురికి కాలువలు లేదా నాలాలను ఆక్రమించిన వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే 3వ వార్డులో రోడ్డుపై వర్షపు నీరు నిలిచిన ప్రాంతాన్ని పరిశీలించి, నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 8వ వార్డులో జేసీబీ సహాయంతో మురికి కాలువలను శుభ్రం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నునుగొండ నరేశ్, బత్తుల నరేశ్, నాయకులు ధర్మపురి వేణుగోపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.





## పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు.



( వరంగల్/ పర్వతగిరి) జులై 05, ప్రజాకలం ప్రతినిధి.

ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలో సీనియర్ బీజేపీ నాయకులు గడదాసు వీరాస్వామి మృతిచెందగా సందర్శించి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పెద్దతండా లో అన్నారం షరీఫ్ మాజీ ఎంపీటీసీ గిరిజన నాయకుడు లునావాత్ బిక్షా నాయక్ మృతి చెందగా భౌతిక కాయానికి పూలమాలవేసి బోరున విలపించారు.

సన్నిహితులందరి ఎదుట భావోద్వేగానికి గురి అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ప్యాక్స్ వైస్ చైర్మన్ సందేల నవీన్, మాజీ ఎంపీపీ కమలాపంతులు, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్ రావు, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు సర్వర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్లు గోనె సంపత్, వంగాల రవీందర్, భీలునాయక్, బాలు నాయక్, రూప్లనాయక్, సమ్మయ్య, ఉపసర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు కొమ్ము రమేష్, నాయకులు సురేందర్ రావు, ఏకాంతం, గాడదాసు శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ బిచ్చ నాయక్ కు నివాళులు తెలిపిన ఫ్యాక్స్ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్.

( వరంగల్/ పర్వతగిరి) జులై 05, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండలం అన్నారం పెద్ద తండా నివాసి మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు లూనావత్ బిచ్చ నాయక్ హైదరాబాద్ లోని ఏఐజి హాస్పటల్ లో చికిత్స పొందుతు శనివారం రాత్రి 10:30 నిమిషాలకు స్వర్గస్తులయ్యారు. ఆదివారం వారి నివాసం లో వారి పార్థివదేహనికి పూల మాలలతో సంతాపం తెలిపిన ఫాక్స్ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బొట్ల కిష్టయ్య, నేతవత్ వీరన్న, కిషన్, మాజీ ఎంపీటీసీ ఈరగాని మనోహర్, మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ షబ్బీర్ ఆలీ, ఇస్మైల్, ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు ఉన్నారు.



## పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసేన 'నిర్మాణ సారథులు' సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, జూలై 4

రంపచోడవరం నియోజకవర్గంలోని పోలవరం జిల్లా ఎటపాక మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు కొమ్ము వెంకటేష్ పార్టీ నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు మాట్లాడుతూ, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నూతన నాయకత్వానికి అవకాశం కల్పించే విధంగా మండల, గ్రామ కమిటీల ఏర్పాటు కోసం దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే యువత, మహిళలు, కార్యకర్తలు ముందుకు వచ్చి బాధ్యతలు స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్ము వెంకటేష్ కూడా కమిటీ బాధ్యతల కోసం దరఖాస్తు సమర్పించారు. సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై పోరాటం, మండల స్థాయిలో పార్టీ విస్తరణ తదితర అంశాలపై చర్చించారు యటపాక మండలంలో సమస్యలని ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా కొమ్ము వెంకటేష్ మాట్లాడుతూ, ఎటపాక మండలంలో పార్టీ




బలోపేతానికి కృషి చేస్తానని, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

## చేనేత సంఘం అభివృద్ధికి కృషి చేస్తా: మహంకాళి కృష్ణమూర్తి




పెద్ద శంకరంపేట జూలై 6 ప్రజాకలం ప్రతినిధి.

పెద్ద శంకరంపేట చేనేత సహకార సంఘం అభివృద్ధితో పాటు చేనేత కార్మికుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని సంఘం నూతన చైర్మన్ మహంకాళి కృష్ణమూర్తి తెలిపారు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశంలో ఆయన పెద్ద శంకరంపేట చేనేత సహకార సంఘం చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మహంకాళి కృష్ణమూర్తిని శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి అభినందించారు. నాయకులు మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత రంగ అభివృద్ధికి కృష్ణమూర్తి సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత రంగ బలోపేతానికి తెలంగాణ చేనేత ఐక్యవేదిక కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.

## కోరుట్ల మినీ గూడ్స్ వ్యాన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

### ఎం.ఏ. రఫీక్ మూడోసారి ఏకగ్రీవ అధ్యక్షుడిగా ఎన్నిక

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 5 (ప్రజాకలం) కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ ప్రాంతం ఫూల్‌వాగు బ్రిడ్జి వద్ద ఆదివారం కోరుట్ల మినీ గూడ్స్ వ్యాన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. రఫీక్ మూడోసారి వరుసగా అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా శనగారపు రమేశ్, కార్యదర్శిగా షేఖ్ మోహియోద్దీన్ (మున్నా), సహాయ కార్యదర్శిగా మహమ్మద్ బషీర్, కోశాధికారిగా దాసరి రాజశేఖర్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా మహమ్మద్ ఆబిద్ పాషా, మహమ్మద్ ఫసియోద్దీన్, అబ్దుల్ వహీద్, కె. సురేశ్, మహమ్మద్ నిహాల్ బాబా, మహమ్మద్ ఇక్బాల్, అబ్దుల్ సలీం, మహమ్మద్ నాహిద్, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ అక్సర్, అబ్దుల్ ఖదీర్, అర్షద్ ఖాన్, వెంకటేష్, మహమ్మద్ మజీద్, అజ్జు, పాల వెంకటేశం, హలీముద్దీన్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నూతన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎం.ఏ. రఫీక్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి మూడోసారి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ బలోపేతం, సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, సభ్యుల సమస్యలను అందరి సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సభ్యులంతా ఐక్యంగా ఉండి అసోసియేషన్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వెల్లుల్లలో ఘనంగా బోనాల మహా జాతర

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 5 (ప్రజాకలం) వెల్లుల్ల గ్రామంలో నూతనంగా కొలువుదీరిన గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాల



మహా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి ఒక బోనాన్ని నైవేద్యంగా సమర్పిస్తూ భక్తులు గ్రామ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పోతారాజుల విన్యాసాలు, బైండ్ల కళాప్రదర్శనలు, డప్పు చప్పుళ్లతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామ ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని, పిల్లాపాపలు, పాడిపంటలు, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని గ్రామ దేవతలను ప్రార్థించారు. ఈ బోనాల మహాజాతరను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 5 ప్రజా కలం : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నిర్మాణం పూర్తయిన ఓ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో ఆదివారం స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పాల్గొని రిబ్బన్ కత్తరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్



ప్రభుత్వం పేద ప్రజలకు తమ సొంతింటి కలను సాకారం చేస్తుందన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఓ పండగలా కొనసాగుతుందన్నారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారుల దంపతులకు మున్సిపల్ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ను వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, 11 వ వార్డు కౌన్సిలర్ గాదే తిరుపతి, నాయకులు రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థి నాయకులు రేపటి సమాజ నిర్మాణ పౌరులు

## మెరిడియన్ పాఠశాలలో వైభవంగా విద్యార్థుల ప్రమాణ స్వీకార మహోత్సవం..




మేడిపల్లి జూలై 4(ప్రజాకలం న్యూస్)

మెరిడియన్ పాఠశాల ఉప్పల్ శాఖలో పాసింగ్ ద టార్చ్ ఆఫ్ లీడర్షిప్ అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఐదవ విద్యార్థుల ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది.గౌరవం స్ఫూర్తికి మూలం బాధ్యత వ్యక్తిత్వానికి పునాది అనే సందేశాన్ని ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యతాయుతమైన ఆలోచన,సేవా భావం,క్రమశిక్షణ నైతిక విలువలను పెంపొందించేలా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి భారత వాయుసేనలో విశిష్ట సేవలు అందించిన వింగ్ కమాండర్ టిజె రెడ్డి,విఎస్ఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నాయకత్వం అనేది అధికారానికి ప్రతీక కాదు అది బాధ్యతకు సేవాభావానికి నిజాయితీకి ప్రతిరూపం.ఒక మంచి నాయకుడు తన మాటలతో కాదు తన నడవడికతో ఆదర్శంగా నిలవాలి అనే విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా హెడ్ యశు భదీప్,హెడ్ గర్ల్ హన్సికరెడ్డి, డిప్యూటీ హెడ్ బై డిప్యూటీ హెడ్ క్యాబినెట్ విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అలంకరించి వారి పదవి బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. అనంతరం నూతన విద్యార్థి నాయకులు పాఠశాల గౌరవాన్ని కాపాడుతూ నిజాయితీ క్రమశిక్షణ సేవా దృక్పథంతో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ మాధురిరెడ్డి, ప్రిన్సిపల్ శైలజరెడ్డి మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠశాలకే పరిమితం కాకుండా విద్యార్థులలో నాయకత్వం బాధ్యత ఆత్మవిశ్వాసం సామాజిక చైతన్యాన్ని పెంపొందించాలి, నేటి విద్యార్థి నాయకులు రేపటి సమాజ నిర్మాణ పౌరులు అని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిజ్ఞ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఈ మహోత్సవ కార్యక్రమం ఆహుతులను అలరించింది. విలువలతో కూడిన విద్యతో భావి నాయకులను తీర్చిదిద్దటంలో మెరిడియన్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.



# పోచంపల్లి మండలంలో ఎల్లవేళలా ఇందిరమ్మ రాజ్యం

### -ఉప్పునూతల వెంకటేష్ యాదవ్

భుదాన్ పోచంపల్లి జులై 5 ( ప్రజా కలం )

జలాల్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టించిన ఇందిరమ్మ ఇల్లు లో భాగంగా జలాల్పూర్ గ్రామంలో పున్న లావణ్య,నరేష్ నేత గృహప్రవేశంనికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆదివారం పోచంపల్లి మండలం జలాల్పూర్ గ్రామంలో ఉన్న పున్న లావణ్య, నరేష్ గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో రెండో విడత త్వరలో ప్రారంభిస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాము. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే ఎల్లవేళలా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జలల్ పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్ల మహేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు పాలకూర్ల ఆగయ్య గౌడ్, ఏర్పుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ శాపాక బిక్షపతి, దేవాలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,

# అంబర్‌పేట్‌లో అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకుడు ముత్తి శ్రీకాంత్‌కు ధన్యవాదాలు తెలిపిన షేక్ కరీం

హైద్రాబాద్ జూలై:05 (ప్రజాకలం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ నాయకుడు,బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ సహకారంతో అంబర్‌పేట్‌లోని పటేల్ బడా ప్రాంతం, సీపీఎల్ మెయిన్ రోడ్, పోలీస్ లైన్స్ సమీపంలోని మసీద్-ఎ-తయ్యుబా వద్ద ఫుట్‌పాత్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు షేక్ కరీం మాట్లాడుతూ, చాలా రోజులుగా ఫుట్‌పాత్ పనులు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, సమీపంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకుడు ముత్తి శ్రీకాంత్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి జోనల్ కమిషనర్‌తో మాట్లాడి, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, సుమారు రూ. 4.30 లక్షల నిధులతో ఫుట్‌పాత్ నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు షేక్ కరీం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ముత్తు శ్రీకాంత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రేమ్‌నగర్‌లో భూమి సరిహద్దు గోడ కూలిపోయినందున, దాని పునర్నిర్మాణం కోసం రూ. 4.30 లక్షల నిధిని మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి పనులలో సహకరించినందుకు షేక్ కరీం కాంగ్రెస్ నాయకుడు ముత్తు శ్రీకాంత్‌కు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.





# బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం

కంటోన్మెంట్:జులై 5: ప్రజాకలం ప్రతినిధి

నిరంతరం కాలుష్యం,మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో విధులు నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని శంకర్ రాజు సూచించారు.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాలతో ట్రాఫిక్-1 డిసిపి కె. రాహుల్ రెడ్డి చొరవతో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శారీరక శ్రమతో కూడిన విధులు నిర్వర్తించే ట్రాఫిక్ అధికారులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ,ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చు కోవాలని సూచించారు.రెటినోవా ఫౌండేషన్, శ్రీకర హాస్పిటల్, ప్లానెట్ ఆప్టిక్స్, పద్మ సాయి డెంటల్ క్లినిక్, స్కై ఫిట్ ఫిజియోథెరపీల సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహించి నట్లు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్లు భవానీ, సాయి వంశీ, తిలక్, హరిత, ప్రవళిక, ఆప్టోమెట్రిస్ట్ భరత్ కుమార్‌ల వైద్య బృందం సిబ్బందికి జనరల్ హెల్త్, కంటి, దంత మరియు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించారని వెల్లడించారు.ఈ శిబిరంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకున్నారని తెలిపారు.




# హైదరాబాద్ మోచి సంక్షేమ సంఘానికి నూతన అధ్యక్షులుగా బైరి మురళి

### - ప్రధాన కార్యదర్శి గడ్డమీది తుకారం ఏకగ్రీవ ఎన్నిక



హైదరాబాద్ : 05 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ మోచి సంక్షేమ సంఘం అభివృద్ధిని ధ్యేయంగా ముందుకు సాగేందుకు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సంఘం నూతన అధ్యక్షుడిగా బైరి మురళి చౌదరి, ప్రధాన కార్యదర్శిగా (జనరల్ సెక్రటరీ) గడ్డమీది తుకారం నాయబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మోచి సంఘ సభ్యులు నూతనంగా ఎన్నికైన ఇరువురు నాయకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హైదరాబాద్ మోచి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సింది స్వామి,జిల్లా కార్యదర్శి సింది పెంటయ్యతో పాటు సంఘం నాయకులు, సభ్యులు అందరూ కలిసి నూతన అధ్యక్షుడు బైరి మురళి చౌదరి,ప్రధాన కార్యదర్శి గడ్డమీది తుకారం నాయబ్‌లకు ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.వారిని శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బైరి మురళి చౌదరి, గడ్డమీది తుకారం నాయబ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం.సభ్యుల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం.హైదరాబాద్ మోచి సంక్షేమ సంఘాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు అందరితో కలిసి సమష్టిగా పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగభూషణం,బలరామ్,వినోద్, పెరుగు రమేష్,నర్సింగ్, సుభాష్, బైరి చక్రం,రాజేష్,రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ లో ప్రజలకు సహాయం కోసం ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు

### -టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి జులై 05( ప్రజా కలం ): సంగారెడ్డి పట్టణం లో 24 , 26 వ వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ ఆధ్వర్యం లో సర్ ప్రక్రియ లో ప్రజలకు సహాయం చేసేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ క్యాంప్




లో 1500 కు పైగా ఓటర్ల కు మ్యాపింగ్ తో ప్రక్రియ ను పూర్తి చేశారు.ఈ శిబిరాన్ని ఆదివారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సందర్శించారు. పూర్తి చేసిన ఫారాలను మహిళలకు అందజేశారు.

ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సర్ ప్రక్రియ పైన, మ్యాపింగ్ ఎలా చేయాలో తెలియని వారి కోసం ప్రత్యేకంగా క్యాంప్ ఏర్పాటు చేసి సహాయం చేయడం అభినందనీయం అన్నారు. ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వో లతో పాటు మహమ్మద్ కుతుబుద్దిన్, షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ ఖాజా, జహీర్, అజ్జు, ఆబెద్, హుజేఫా, జాహెద్, అడ్డూ, ఇఫ్తేకర్, రవుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ వి ఎం హాస్పిటల్ లో అత్యవసర వైద్య సేవలపై రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు




గజ్వేల్ నియోజకవర్గం:05 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం లక్ష్మక్కపల్లి ఆర్ వి ఎం హాస్పిటల్ లో అత్యవసర వైద్య సేవల మీద రాష్ట్ర స్థాయి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అవగన సదస్సు నిర్వహించారు,రోగులకు అందించాల్సిన వైద్యం గురించి చర్చించి,సలహాలు,సూచనలు అందజేశారు, పి జి లో ఎమర్జన్సీ వైద్య విద్యార్థిని,విద్యార్థులతో అత్యవసర స్థితిలో ఉన్న రోగులకు గోల్డెన్ అవర్ లో అందించాల్సిన తక్షణ వైద్యం మీద సుదీర్ఘ చర్చ నిర్వహించారు,రోడ్డు ప్రమాదాలు,గుండె పోటు వంటి అత్యవసర సమయాల్లో వైద్యులు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణులు సలహాలు సూచనలు అందజేశారు,ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగంలో పీజీ అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అత్యవసర చికిత్స లో కీలకమైన మెలుకువలు, అధునాతన వైద్య విధానాల గురించి వివరించారు, ఆర్ వి ఎం హాస్పిటల్ వారు సేవా గుణంతో రోగులకు వైద్య సేవలు అందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని యాజమాన్యం కు అభినందనలు తెలిపారు,అత్యవసర సమయాల్లో వేగంగా, ఖచ్చితత్వంతో స్పందించి రోగుల ప్రాణాలను కాపాడాలని లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని హాస్పటల్ యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి కృష్ణ, డైరెక్టర్ ఆర్వీఎంఐఎంఎస్, ఆర్.సి. డాక్టర్ నర్సయ్య డైరెక్టర్ ఆర్వీఎంఐఎంఎస్,ఆర్.సి.డాక్టర్ అభిషేక్ అరోరా డీన్ ఐయిమ్స్ బీబీనగర్, డాక్టర్ వెంకట్ కోటంరాజు కన్సల్టెంట్ ఈ.డి. రాయల్ డెర్బీ హాస్పిటల్ యు.కె.డాక్టర్ ఆషిమా శర్మ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈ.డి. నిమ్స్ హైదరాబాద్, ప్రొఫెసర్లు, సీనియర్ వైద్యులు, పెద్ద సంఖ్యలో పీజీ వైద్య విద్యార్థులు మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో గజ్వేల్ సూర్య నమస్కారాల బృందం

గజ్వేల్:05 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన సూర్య నమస్కారాల బృందం సభ్యులు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.నిత్యం యోగా, సూర్య నమస్కారాలు



చేస్తూ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఈ బృందం,లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ ఈ ఆధ్యాత్మిక యాత్రను చేపట్టింది. యాదగిరి కొండపైకి చేరుకున్న బృందం సభ్యులు స్వయంభూ నరసింహ స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వీరికి వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఆరోగ్యంతో ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ స్వామివారిని వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సూర్య నమస్కారాల బృందం సభ్యులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com